# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX    YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 AUGUST    No. 09


## THE HOLY BIBLE

Please memorize this portion

**కీర్తనలు 37:1-8**

1. చెడ్డవారిని చూచి నీవు వ్యసనపడకుము దుష్కార్యములు చేయువారిని చూచి మత్సరపడకుము.
2. వారు గడ్డివలెనే త్వరగా ఎండిపోవుదురు. పచ్చని కూరవలెనే వాడిపోవుదురు
3. యెహోవాయందు నమ్మికయుంచి మేలుచేయుము. దేశమందు నివసించి సత్యము ననుసరించుము
4. యెహోవానుబట్టి సంతోషించుము ఆయన నీ హృదయవాంఛలను తీర్చును.
5. నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును
6. ఆయన వెలుగునువలె నీ నీతిని మధ్యాహ్నమునువలె నీ నిర్దోషత్వమును వెల్లడిపరచును.
7. యెహోవా యెదుట మౌనముగానుండి ఆయనకొరకు కనిపెట్టుకొనుము. తన మార్గమున వర్ధిల్లువాని చూచి వ్యసనపడకుము దురాలోచనలు నెరవేర్చుకొనువాని చూచి వ్యసపడకుము.
8. కోపము మానుము ఆగ్రహము విడిచిపెట్టుము వ్యసనపడకుము అది కీడుకే కారణము.

# ఫలము ఫలించుటకు స్వేచ్ఛ!

## FREEDOM TO BEAR FRUIT !

రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి



ప్రియమైన ప్రతిధ్వనించు పిలుపు విస్తరించిన కుటుంబ సభ్యులకు,

మన దేశముయొక్క 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమునుబట్టి మీలో ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభములు!

ఈ రోజున స్వార్థరహితులుగా వారి జీవితములను సమర్పించిన లెక్కించలేనంత హతసాక్ష్యులను మనము కృతజ్ఞతతో జ్ఞాపకము చేసుకొని మరియు ఘనపరచుచున్నాము వారి వలన మనము స్వాతంత్ర్యము యొక్క ఆశీర్వాదములను అనుభవించుచున్నాము. నేను ఈ ఉద్దేశముమీద ఆలోచిస్తున్నప్పుడు, అత్యంత గొప్ప స్వాతంత్ర్యము గురించి జ్ఞాపకము చేయబడ్డాను-అదేదనగా మనకు ఆ స్వాతంత్ర్యము సంపాదించుటకు యేసుక్రీస్తు పోరాడాడు.

మనము ఒకప్పుడు పాపమునకు దాసులమని లేఖనము బోధించుచున్నది (రోమా 6:20). అపొస్తలుడైన పౌలు దీనిని ఎంతో తీవ్రముగా రోమా 7:24వ వచనములో తెలియజేశాడు, అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును? ఇది కేవలము పౌలు యొక్క పరిస్థితి మాత్రమే కాదు-మానవజాతియంత పరిస్థితి ఇది. విమోచనలేకుండ మనము నిరీక్షణ లేనటువంటివారము.

అయితే యేసుక్రీస్తు మన లోకములో ప్రవేశించి, కలువరి సిలువమీద తన ప్రాణమును పెట్టాడు, మరియు విజయముతో మూడవ దినమున తిరిగి లేచాడు. ఆయన మరణము మరియు పునరుత్థానము ద్వార, ఆయన పాపమును, శాపమును మరియు మరణమును జయించాడు-మరణమా, నీ ముల్లెక్కడ? అని ధైర్యముగా ప్రకటించాడు. ఆయన పరిపూర్ణ బలిని అర్పించి, మనకు నిజమైన మరియు నిత్య స్వాతంత్ర్యమును ఇచ్చాడు.

తరువాయి భాగము 3వ పేజిలో




## ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

* Please Subscribe and Share *

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...

REACHING NATIONS



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.


EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call


**యెహోవా నా కాపరి,**
**నాకు లేమి కలుగదు.- కీర్తన 23 : 1**

57th Year

## పరిచర్యలో 57వ సంవత్సరములో ప్రవేశించుట!

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామమునకు స్తుతి కలుగునుగాక!

దేవుని కృప మరియు అనుగ్రహముచేత, నేను ఏడు సంవత్సరముల చిన్న వయస్సులోనే ఆయన పరిచర్యలో పరిచర్య చేయుటకు కోరికను పొందుకున్నాను. వ్రాయబడిన విధముగా, ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయా సంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే- ఫిలిప్పీ.. 2 : 13.

ఈ దైవిక పిలుపు నెల్లూరైకోనమ్‌లో ఉన్న నా తల్లి సంఘములో మొదట వేరు పారినది- నెయ్యూరు చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా. ఆ సమయము నుండి, దేవుడు లోక చెడు ప్రభావములనుండి నన్ను నమ్మకముగా భద్రపరచాడు మరియు తన పరిచారకునిగా నన్ను రూపించి మరియు తర్ఫీదును ఇస్తు కొనసాగాడు. నా జీవితమంత దేవుని ప్రేమ ఎంతగానో చాలినది. నా స్వంత కోరికలతో రూపించబడిన జీవితమును ఇచ్చుటకు బదులుగా, ఆయన ప్రేమతో నన్ను సరిదిద్దుతు మరియు క్రమశిక్షణలో పెడుతు, ఆయన కుమారుడిగా మరియు ఆయన సేవకుడిగా ఉండుటకు నన్ను రూపించాడు.

శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు, దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు? - హెబ్రీ... 12 : 7



ప్రయాణము సులభము కాదు. నేను నడచిన మార్గము తరచుగా మానవ బలమును మించిన శ్రమలు మరియు కష్టములతో కూడుకొనినది. అయినప్పటికి, నేను ఆయన రొమ్మును ఆనుకొను అవకాశమును కలిగి ఆశీర్వదించబడ్డాను, మరియు కొన్ని సమయాలలో అనగా జీవితములో ఎక్కువ కష్టముల ద్వార వెళ్లుచున్న సమయములో ఆయన భుజములమీద నేను మోసికొనిపోబడ్డాను. నా హృదయములో ఎటువంటి సందేహము లేదు- దేవుడు దయాళుడు. ఆయన దుడ్డుకఱ్ఱయు మరియు ఆయన దండమును నిరంతరము నాకు ఓదార్పుగా ఉండెను.

గత 56సంవత్సరములకు పైన పరిచర్యలో, ప్రభువు నాకు లెక్కలేనన్ని జ్ఞాపకాలు మరియు అర్థవంతమైన అనుభవములను నాకు అనుగ్రహించాడు. తన కొలవలేని కృపచేత, నేను 2025 ఆగష్టు 10వ తేది పరిచర్యలో 57వ సంవత్సరములోనికి అడుగుపెట్టబోవుచున్నాను, శారీరకముగా మరియు ఆత్మసంబంధముగా చక్కని ఆరోగ్యముతో మరియు చక్కని సాక్ష్యముతో ప్రవేశించుచున్నాను.

మొదటి శతాబ్దపు సంఘముయొక్క అపొస్తలుల బోధలను ఏ మాత్రము మార్చకుండ ప్రకటన యొక్క సూత్రములను అనుసరిస్తు ఈ తరమునకు బోధిస్తున్నాను.

మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు దుబారా లేకుండ, మరియు ఆకస్మిక ఆర్థిక లేదా ఆర్థిక విస్తరణలు లేకుండా కార్యములు జరిగించుటకు ముందుకు కొనసాగుచున్నాయి. మేము మా పిలుపు మరియు దర్శనమునకు సమర్పణ కలిగి నిలిచియున్నాము, కేవలము నిలిపివుంచే కృపచేత మాత్రమే.

ఆయనకే సమస్త మహిమ కలుగునుగాక!

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

## మా ప్రస్తుత పరిచర్యలు!

1. 24- గంటల ప్రార్థన సహకారము
2. సంఘ స్థాపన
3. ప్రతిధ్వనించు పిలుపు- 16 భాషలలో మాసపత్రిక ప్రచురించబడుచున్నది.
4. బైబిల్‌కోర్- బేసిక్ బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు పోస్టు ద్వార, మూడు భాషలలో సమర్పించబడుచున్నది
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు 2 భాషలలో సమర్పించబడుచున్నాయి
6. నెహెమ్యా బైబిల్ కళాశాలలు- చేపక్, సంతోపురమ్ మరియు వేలచెరిలయందు రెసిడెన్షియల్ క్యాంపస్‌లు.
7. సువార్త ముద్రణా యంత్రము
8. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల- గ్రామ ఉన్నత పాఠశాల
9. సెమినార్లు
10. సువార్త సభలు
11. ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ పరిచర్యలు
12. సామాజిక వ్యాప్తి మరియు సేవ

ప్రభువు కొరకు గొప్ప కార్యములు చేయుటకు, ఆసక్తితో పనిచేయుటకు, ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని నిరంతరము కోరుకొనుచున్నాను (1 కొరింథీ..9:22), ప్రభువుకొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకు నేను సిద్ధముగా ఉన్నాను (లూకా 1:17).

ఈ ప్రయాణము ఓటములు, కష్టములు, బాధలు, బలహీనతలు, పొరపాట్లు మరియు లోతైన ఒంటరితన క్షణములు కలిగియున్నప్పటికి, నేను నిరంతరము నాయందు దేవుని యొక్క బలమైన హస్త శక్తి పనిచేయుటచేత బలపరచబడుచున్నాను. ప్రతి సవాలులో, ఆయన మాత్రమే నా మార్గదర్శిగా, అనుగ్రహించువాడుగా, నమ్మకమైన స్నేహితుడిగా మరియు మారని సంరక్షుడిగా ఉన్నాడు.

నాతో నిలిచిన ప్రతి ఒక్కరికి- నా సంతోషము మరియు నా కష్టములో- శ్రేష్ఠమైన ప్రతి వరముతో దేవుడు మిమ్మును సమృద్ధిగా ఆశీర్వదించునుగాక. తన మహిమగల పరిచర్యకు అనేకులైన జతపనివారిని మరియు సహకారులను ప్రభువు లేపునట్లు నేను నిరంతరము ప్రార్థించుచున్నాను.

చీకటి నన్ను చుట్టు ముట్టినప్పుడు, ఓ ప్రభువా, నీవు నాతో ఉన్నావు!

నేను అనాథగా అటు ఇటు తిరిగాను- అయినప్పటికి నీవు నన్ను హత్తుకొన్నావు!

1. అరణ్యము ద్వార నడుస్తున్నప్పుడు, మీరు నన్ను కాపాడుదురు! మార్గము కష్టము మరియు కఠినమైనదైనప్పటికి, మీరు మీ కృపచేత నన్ను ఆదరించు- దురు!
2. మారా నీరు మధురముగా మారును-మార్పులేని నా ప్రియుడు నా స్వంత- మయ్యాడు, యేసు! యేసు! మీరు పేదలను మీ బలమైన హస్తముతో ఎత్తి- పట్టుకొందురు.
3. నా పాదము జారినప్పుడు, మీ కృప నన్ను బ్రతికించినది. మీరు నా కొమ్మును అభిషేకము చేయుదురు మరియు నన్ను లేవనెత్తుదురు.

దేవుని కృప మీ అందరికి తోడై యుండునుగాక. ఆమేన్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము

ఇది సత్యము. మరియు యేసు సెలవిచ్చి- నదేమనగా, ... నేనే మార్గమును, సత్యమును మరియు జీవమును... యోహాను 14 : 6. ఆయన ఈ విధముగా కూడ ప్రకటించాడు, ... మీరు సత్యమును ఎరుగుదురు, సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును. యోహాను 8 : 32. ఆ సత్యము యేసుక్రీస్తు మాత్రమే.

ప్రస్తుతము మనము ఈ మహిమగల స్వాతంత్ర్యమును పొందుకున్నాము, దానితో మనము ఏమి చేయాలి?

యేసుక్రీస్తు దీనికి యోహాను సువార్త 15:16 నందు జవాబును ఇచ్చాడు: మీరు నన్ను ఏర్పరచు- కొనలేదు, అయితే మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన అనుగ్రహించునట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని....

ఆయన మహిమకొరకై నిరంతరము నిలుచు ఫలమును ఫలించుటకు యేసుక్రీస్తునందు మన స్వాతంత్ర్యమును ఉపయోగించుదము గాక.

కాబట్టి, యేసుక్రీస్తు మనకు స్వాతంత్ర్యమును అనుగ్రహించాడు అని మనము గ్రహించుచున్నాము, ఆ స్వాతంత్ర్యము ద్వార ఫలము ఫలించుటకు కూడ ఆయన ఎదురుచూచును.

## I. ఆయనయందు నిలిచియుండుట!

మనము ఫలము ఫలించుటకు ఉన్న ఒకే ఒక మార్గము ఆయనయందు నిలిచియుండుట. బైబిల్ సెలవిచ్చునదేమనగా.




### అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మా చిరునామా : మీ సహకారము మీకు చక్కగా సేవచేయడానికి సహాయపడుతుంది!

ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా
సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org


ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు యోహాను 15:5

ఇది ఫలభరితమైన జీవితమునకు పిలుపును చాలా స్పష్టముగా తెలియజేస్తుంది.

ఫలించుట:

మనము ఆయనయందు నిలిచియున్నప్పుడు, మనము ఫలిస్తాము!

పిరమిడ్‌గా సూచించబడుచున్న ఈ చిత్రము నిలిచియుండుట నుండి ఫలించుటకు అభివృద్ధిని తెలియజేస్తుంది.




Apart from me you can do nothing (john 15:5). This stark declaration reminds us that branches survive only by remaining connected to their source.

## (a) నిలిచియుండుట

నిలిచియుండుట క్రీస్తుతో మన ప్రాథమిక సంబంధమును సూచించుచున్నది. ఇది సాధారణ సహవాసము కాదు, అయితే ప్రాణాధారమైన, జీవమును ఇచ్చు సంబంధము. యేసుక్రీస్తు దీనిని నిలిచియుండుట అని వర్ణించాడు-ఈ మాటలు శాశ్వతము, అన్యోన్యత, మరియు నిరంతర ఆధారమును తెలియజేస్తున్నాయి.

## (b) పోషణ

పోషణ, రెండవ స్థాయి ఈ సంబంధము ద్వార ఏమైతే ప్రవహిస్తుందో దానిని సూచిస్తుంది. శాఖలు ఏ విధముగానైతే రసమును, పోషకములను మరియు నీటిని తీగనుండి పొందుకుంటాయో, అదే విధముగా, మనము యేసుక్రీస్తునుండి ఆత్మ సంబంధమైన వనరులను పొందుకుంటాము- ఆయన జ్ఞానము, బలము, ప్రేమ మరియు కృప. ఈ పోషణ దాని అంతటికి అదే రాదు, మనవైపు నుండి చురుకుగా పొందుకోవడమును ఇది కోరుకుంటుంది.

## (c) సమృద్ధి ఫలము!

శిఖరమున, సమృద్ధి ఫలము ఈ నిలిచియుండు సంబంధము కలిగియుండు ఫలితముగా సూచించుచున్నది. ఫలము మన ప్రయాసయొక్క ఫలితము కాదు లేక మానవ ప్రయత్నము కాదు అయితే క్రీస్తుతో ఆరోగ్యకరమైన ఐక్యతను కలిగియుండుట వలన ఇది ప్రవహిస్తుంది. ఈ ఫలము స్వభావము రూపాంతరము చెందుట (గలతీ...5:22-23)మరియు శక్తివంతమైన పరిచర్య అను రెండింటిని కలిగి-యుంటుంది.

కాబట్టి, ఫలము ఫలించుటకు, మనము దేవునితో ఖచ్చితముగా సంబంధము కలిగియుండాలి, యోహాను 15:5 నొక్కిచెప్పునదేమనగా రక్షకుడిమీద పూర్తిగా మనము ఆధారపడాలి. నాకు వేరుగా ఉండి మీరు కొన్ని చేయగలరు లేక మీరు తక్కువ ప్రభావితులవుతారు అని యేసుక్రీస్తు చెప్పలేదు. ఆయన సెలవిచ్చినదేమనగా, ఏమియు చేయలేరు. మనము ఆత్మసంబంధముగా ఏదైనా ఫలించాలి అంటే మనలో ప్రవహించు ఆయన జీవముమీద మనము పూర్తిగా ఆధారపడాలని ఇది నొక్కి చెబుతుంది.

## II క్రీస్తునందు నిలిచియుండుటకు మనము ఏవిధముగా కొనసాగగలము?

క్రీస్తునందు నిలిచియుండుటకు మనకు సహాయము చేయు నాలుగు ముఖ్యమైన అంశాలు ఉన్నాయి.

## (a) వాక్యము!

బైబిల్ చదువుట అనేది కేవలము మానసిక సాధన మాత్రము కాదు- ఇది ఆత్మసంబంధమైన పోషణ. మనము బైబిల్‌ను ఎంత ఎక్కువగా చదివి మరియు ధ్యానిస్తామో అంత ఎక్కువగా ఆయనను పోలినవారమవుతాము.

నేను నీ యెదుట పాపము చేయకుండునట్లు నీ వాక్యము నా హృదయములో ఉంచుకొనియున్నాను- కీర్తనలు 119:11.

దేవుని మాట వెలుగువలె పనిచేస్తుంది, మనలను మనమే సరిచేసుకొనుటకు మాత్రమే కాదు అయితే ప్రేమ మరియు సత్యముతో ఇతరులను కూడ సరిచేయుటకు సహకరిస్తుంది.

సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి. - కొలొస్స...3:16.

లేఖనమును చదువుట అనేది ఎంత ప్రాముఖ్యమో అంతే ప్రాముఖ్యము దానిని ధ్యానించుట. ఇది అకస్మాత్తుగా జరిగేదికాదు, ఇది ఉద్దేశపూర్వకమైనదిగా మరియు క్రమబద్ధమైనదిగా ఉండాలి. అప్పుడు మాత్రమే వాక్యము మన మనస్సులను నూతనపరుస్తుంది మరియు దేవునితో మన హృదయములను సరిచేస్తుంది.

## (b) ప్రార్థన!

ప్రార్థన అనునది దేవునితో రెండు వైపుల సంబంధము కలిగియుండుట - విన్నపముల జాబితా మాత్రమే కాదు. అనేకసార్లు, మనము దానిని షాపింగ్ జాబితాలాగా చూస్తాము. అయితే నిజమైన ప్రార్థన అనునది మనలను చేసిన సృష్టికర్తతో నిరంతర సంబంధము కలిగియుండుట.

వినుకక నిత్యము ప్రార్థనచేయుడు, -1 థెస్స లోనిక 5:17 ఎడతెగకుండ ఏ విధముగా ప్రార్థన చేయగలము? దినమంతయు దేవునితో మాట్లాడుట-డ్రైవింగ్ చేసేటప్పుడు, నడుచుచున్నప్పుడు, వంటచేయుచున్నప్పుడు, లేక శుభ్రము చేయుచున్నప్పుడు, మీ జీవితములోని ప్రతి విషయమును ఆయనతో పంచుకోవడము.

## (c) విధేయత!

మూడవ ముఖ్యాంశము విధేయత. యోహాను సువార్త 15:10, యేసుక్రీస్తు విధేయత మరియు ఆయనయందు నిలిచియుండుట మధ్యలో ఉన్నటువంటి సంబంధమును బయలుపరుస్తుంది. విధేయత భారమైనటువంటి విధికాదు లేక చట్టపరమైన అర్హత కాదు. బదులుగా, ఇది దేవుని పట్ల ప్రేమతో ప్రేరేపించబడిన స్పందన.

మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలు గైకొందురు - యోహాను 14:15.

## (d). సహవాసము!

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 10:24-25 సహవాసము యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఇటీవల కాలములలో, అనేకులు యూట్యూబ్ సంఘములతో ఆదరించబడునట్లుగా పెరుగుచున్నారు. ఆన్‌లైన్ వనరులు ఆత్మసంబంధమైన ఎదుగుదలకు సహకరించినప్పటికి, వ్యక్తిగా కూడుకొనుదానిని మార్చేదిగా ఉండరాదు. ఇది దేవుని నుండి చాలా స్పష్టమైన ఆజ్ఞయై ఉన్నది.

క్రైస్తవ సహవాసము జవాబుదారీతనము, ప్రోత్సాహము, మరియు క్రీస్తుతో మన వ్యక్తిగత నడకను బలపరచేదిగా ఇతరులతో పంచుకొను అంశాలు అను మొదలగువాటిని సమర్పిస్తుంది.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఆగష్టు 19 2025 నుండి 2025 సెప్టెంబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)



## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

**ఆగష్టు 19.** ప్రధాన సంఘములోని యౌవనస్థుల మరియు యౌవనస్థురాండ్ర సహవాసముమీద దేవుని ఆశీర్వాదములనుబట్టి

**ఆగష్టు 20.** 2025, జులై 1వ తేదిన సంతోషపురమునందు నెహెమ్యా బైబిల్ కళాశాలను తిరిగి ప్రారంభము చేయడానికి మమ్ములను బలపరచినందుకు.

**ఆగష్టు 21.** 2025, ఆగష్టు 10వ తేదిన నిర్వహించిన మా 56వ వార్షికోత్సవ ఉత్సవములను ఆశీర్వదించినందుకు.

**ఆగష్టు 22.** ఐక్యత మరియు సమర్పణతో పనిచేసే సమర్పణ కలిగిన ఉద్యోగులను అనుగ్రహించినందుకు.

**ఆగష్టు 23.** మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల విద్యార్థులను, ఉద్యోగులను, ప్రిన్సిపాల్‌ను ఆశీర్వదించినందుకు.

**ఆగష్టు 24.** మాకు నీతిపరముగా మరియు ఆర్థికపరముగా సహకరించు నమ్మదగిన భాగస్వాములను మాకు అనుగ్రహించినందుకు.

**ఆగష్టు 25.** మా ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబములను కాపాడు-చున్నందుకు.

**ఆగష్టు 26.** సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలయొక్క నూతన అడ్మిషన్లను బట్టి

**ఆగష్టు 27.** మా సహకారులపైన దేవుని ఆశీర్వాదములను బట్టి

**ఆగష్టు 28.** మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబముపైన దైవిక కాపుదలను బట్టి

**ఆగష్టు 29.** మా ప్రతిధ్వనించు పిలుపు ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను బట్టి

**ఆగష్టు 30.** మన మిషనరీలమీద మరియు పరిచర్యలో ఉన్న వారి కుటుంబి-కులపైన దేవుని కాపుదలను బట్టి

**ఆగష్టు 31.** గత నెలంతయు మా అక్కఱలు తీర్చిన దేవుని ఏర్పాటును బట్టి

**సెప్టెంబర్ 01.** మా సంఘములలో చేరిన నూతన సభ్యులను బట్టి

**సెప్టెంబర్ 02.** మా నెహెమ్యా బైబిల్ కళాశాలలలో నూతన విద్యార్థుల ప్రవేశములో ఆయన కృపను బట్టి

**సెప్టెంబర్ 03.** మా ఉప సంపాదకుల సహకారము మరియు సమర్పణను బట్టి

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

**సెప్టెంబర్ 04.** ప్రతిధ్వనించు పిలుపు యొక్క ప్రధాన సంఘము మరియు దాని యొక్క శాఖల విశ్వాసులు మరియు వారి కుటుంబముల క్షేమము కొరకు

**సెప్టెంబర్ 05.** మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగ-స్వాములు, మరియు వారి కుటుంబముల యొక్క అక్కఱలు మరియు ఆసక్తుల కొరకు

**సెప్టెంబర్ 06.** మా రాష్ట్ర కో-ఆర్డినేటర్లు మరియు వారి సహవాసముల క్షేమము మరియు ఐక్యత కొరకు

**సెప్టెంబర్ 07.** స్త్రీలు మరియు పిల్లలకు వ్యతిరేకముగా ఉన్న హింస నిర్మూలించ-బడునట్లు

**సెప్టెంబర్ 08.** పలురకములైన పరిచర్యలలో మా సీనియర్ పాస్టరైన రెవరెండ్. యస్. శ్యామ్ సెల్వ రాజ్‌కు నూతన దర్శనము మరియు అభిషేకము అనుగ్రహించబడులాగున

**సెప్టెంబర్ 09.** మా ఉద్యోగస్థులందు మరియు వారి కుటుంబములపట్ల దైవిక కాపుదలను బట్టి

**సెప్టెంబర్ 10.** మా సువార్త ముద్రణాయంత్రము మరియు దాని పనివారిలో సామర్థ్యము మరియు శ్రేష్ఠత అభివృద్ధి చెందులాగు.

**సెప్టెంబర్ 11.** మా నెహెమ్యా బైబిల్ కళాశాలలో బోధించు మరియు అనువాదము చేయు జతపనివారి ప్రయాస కొరకు

**సెప్టెంబర్ 12.** క్రైస్తవ ప్రసంగీకులు సువార్తను నమ్మకముగా మరియు రాజీపడకుండ ప్రకటించులాగున

**సెప్టెంబర్ 13.** నెహెమ్యా బైబిల్ కళాశాలలో ప్రవేశము అభివృద్ధి చెందునట్లు

**సెప్టెంబర్ 14.** అన్ని దేశాల మధ్య ఐక్యత మరియు సమాధానము కొరకు

**సెప్టెంబర్ 15.** త్రాగుబోతులు మరియు చెడు పనులు చేయువారు నిజమైన మారుమనస్సు పొంది రూపాంతరము చెందునట్లు

**సెప్టెంబర్ 16.** మా పరిచర్యలు విస్తరించబడునట్లు మరియు సువార్త ప్రపంచ-మంతట ప్రకటించబడునట్లు

**సెప్టెంబర్ 17.** మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబముల క్షేమము కొరకు

**సెప్టెంబర్ 18.** ప్రతి కుటుంబములో సమాధానము నిలిచియుండుట్లు.

4వ పేజి తరువాయి భాగము...

## III. నిలిచియుండు ఫలము - పట్టుదల:

నాలుగు ప్రాముఖ్యమైన అంశాలు మన జీవితములలో నిరంతరము ఎప్పుడైతే నిలుస్తాయో, నిలిచియుండు ఫలము ఫలించుటకు మనము బలపరచబడ్డాము.

ఫలము ఫలించాలని యేసుక్రీస్తు తన శిష్యులకు కేవలము చెప్పలేదు, నిలిచియుండు ఫలము ఫలించమని యేసుక్రీస్తు చెప్పాడు-నిరంతరము నిలిచియుండు ఫలము, పరీక్ష సమయములో నిలిచియుండు ఫలము.



ఇది సీక్వోయా చెట్టు యొక్క రూపమైయున్నది-ప్రకృతిలో పట్టుదలను సూచించు అత్యంత శక్తివంతమైన గుర్తులలో ఇది ఒకటి. ఈ దిగ్గజాలలో కొన్ని 3,000 సంవత్సరాలకు పైగా నిలిచియున్నాయి, లెక్కలేనన్ని మంటలు, తుపానులు మరియు వాతవరణ మార్పులకు కూడ నిలువబడియున్నాయి. ఇవి పట్టుదల యొక్క ప్రాముఖ్యతను జ్ఞాపకము చేయునవిగా సేవచేస్తాయి మరియు ప్రతి రూపములోని అభివృద్ధిలో ఉన్నటువంటి ఓపికను తెలియజేస్తాయి.

నిజమైన అభివృద్ధి-శారీరక, మేధాసంబంధమైన, లేక సంబంధాలకు సంబంధించినదైన అభివృద్ధి నిరంతర పట్టుదల వలన మాత్రమే సాధ్యమవుతుంది. ఓపిక మరియు పట్టుదల నిరంతరము నిలుచు అభివృద్ధికి రెండు స్థంభములవంటివి.

నాలుగు దశల అభివృద్ధి

### (a) ప్రారంభ అభివృద్ధి!

నూతన విశ్వాసులు ఆత్మసంబంధమైన హనీమూన్ దశ ద్వారా తరచుగా వెళ్లుదురు, గుర్తించదగిన రూపాంతరము మరియు ఆసక్తి చేత గుర్తించబడి, యేసుక్రీస్తుతో వారి ప్రారంభ సంబంధము దృశ్యమైన మరియు నిజమైన మార్పులను తీసుకొనివస్తుంది, కాలము మరియు శ్రమల చేత ఇవి ఇంకను పరీక్షింపబడవలసినప్పటికి.

### (b) పరీక్ష కాలము!

ప్రతి అభివృద్ధి ప్రయాణములో ఇది చాలా ప్రాముఖ్యమైన దశ. ప్రారంభ ఫల కాలము తరువాత, ఆ ఫలము యొక్క నిజమైన లోతు మరియు బలమును తెలియజేయడానికి నిరంతరము పరీక్ష కాలము వస్తుంది. మత్తయి సువార్త 13వ అధ్యాయములో, యేసుక్రీస్తు విత్తువాని గూర్చిన ఉపమానమును గురించి మాట్లాడినప్పుడు, అభివృద్ధి అనేది విత్తనములు విత్తబడిన నేలమీద ఏ విధముగా ఆధారపడి ఉన్నదో ఆయన వివరించారు. కొన్ని విత్తనములు తొందరగా మొలకెత్తాయి అయితే హింస లేక జీవనపరమైన చింతల ద్వార ఎండిపోయాయి.

అదే విధముగా, లెక్కలు తెలియజేయునదేమనగా అనేక విశ్వాసులు కష్ట సమయాలలో పడిపోవుదురు. ఇదే పద్ధతి మానవ సంబంధములలో తరుచుగా గమనించబడుతుంది-వాగ్దానముతో ప్రారంభమైనది కాలము, శ్రమలు మరియు ఒత్తిడుల ద్వారా పరీక్షింపబడుతుంది.

### (C) నమ్మదగిన కొనసాగింపు దశ!

ఈ దశ పరిపక్వమైన శిష్యత్వమును సూచిస్తుంది. గలతీ.. 6:9 మనకు జ్ఞాపకము చేయునదేమనగా, మనము మేలుచేయుటయందు విసుకకయుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంటకోతుము.

పట్టుదల అత్యంత ప్రాముఖ్యమైన సమయము ఇది. విడిచిపెట్టాలని మనము భావించవచ్చును, ఆత్మసంబంధముగా ఎండిపోయిన కాలముగా ఇది కనిపించవచ్చును-అయితే విశ్వాసములో ముందుకు సాగడము నిజమైన ఆత్మీయ పరిపక్వతను సూచిస్తుంది. మన ఆత్మసంబంధమైన పితరులు దీనిని మాదిరిగా చూపించారు.

నా తండ్రి మా సంఘమును ప్రారంభము చేసినప్పటి సంఘటనలను నేను జ్ఞాపకముంచుకొన్నాను-ప్రారంభములో, నా తండ్రి మరియు ఆయనతో పాటు నేను మాత్రమే ఉన్నాము. ప్రసూతి సెలవుమీద నా తల్లి వెళ్లినప్పుడు, మేమిద్దరము మాత్రమే ఉండేవారము. ఆదివారము తరువాత ఆదివారము, నా తండ్రి వేలమందికి ప్రకటించుచున్నట్లు ప్రకటించేవాడు, ఎల్లప్పుడు బలిపీఠపు పిలుపును ఇస్తు ఉండేవాడు. నేను చాలా లేత వయస్సులో ఉండేవాడిని, అయితే నేను నా చెయ్యిని ఎత్తి ప్రతి ఆదివారము అతని పిలువునకు స్పందించేవాడిని.

దినములు గడిచాయి, నెలలు గడిచాయి. ప్రత్యక్షముగా కనిపించే ఫలము అంటు ఏమి లేదు. అయినప్పటికి, నా తండ్రి ఎప్పటికి విడిచిపెట్టలేదు, విశ్వాసపు కన్నులతో చూస్తు ముందుకు వెళ్లాడు.

దేవునికి స్తోత్రము- తుదకు, ప్రభువు మా సంఘమును ఆశీర్వదించాడు.

తరువాయి భాగము 8వ పేజిలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
Rush for admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR** - Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Telugu Service : 4.00 p.m. Sunday**
19. **Hindi Service : 5.00 p.m. Sunday**
20. **Tamil & English Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.30 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## ఒకడు నన్ను సేవించినయెడల నా తండ్రి అతనిని ఘనపరచును- యోహాను 12 : 26

అనేక సందర్భములలో దేవుడు నా ద్వార గొప్ప కార్యములను చేశాడు. ప్రధాన కార్యాలయములు మరియ బయటి ప్రదేశములలో కూడ సూచకక్రియలు మరియు అద్భుత కార్యములు నా ద్వార చేయించుట వలన నన్ను దేవుడు ఘనపరచాడు. దీని ద్వార ఈ పరిచర్య యొక్క సువాసన ప్రపంచములోనికి అనేక భాగములకు వ్యాపించినది. దేవుని పేరు మహిమపరచబడాలి.

ఒకసారి నేను సిడ్ని, మెల్‌బోర్న్, ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌నందు పరిచర్యచేయుచున్నాను, అనేకమంది మహిమగల దేవునిచేత తాకబడ్డారు.

ఒకసారి ఆస్ట్రేలియా జంట నేను నివసించుచున్న ఇంటిలో నన్ను దర్శించడానికి వచ్చారు. వారు కన్నీళ్లు కార్చుతు, వివాహమై 13 సంవత్సరములైనప్పటికి పిల్లలు లేరని నాకు చెప్పారు. సమాధానకరమైన మార్గములో విడాకులకు దరఖాస్తు చేసుకొనబోవుచున్నారని కూడ నాకు చెప్పారు. దానికొరకు ప్రార్థించమని వారు నన్ను అడిగారు (వారి దేశములో విడాకులు తీసుకొనుట అనునది సహజము).

నేను చాలా బాధపడ్డాను, కాబట్టి దేవుడు మీకు బిడ్డను అనుగ్రహించునట్లు నేను ప్రార్థన చేయుదునా అని అడిగాను. వారు నవ్వి నాతో చెప్పినదేమనగా-మేము ప్రసిద్ధిగాంచిన వైద్యులందరి దగ్గరకు వెళ్లాము అయితే వారు ఏమియు చేయలేకపోయారు. ఏ విధముగా ప్రార్థన బిడ్డను తీసుకొనివస్తుందని? నన్ను ప్రశ్నించారు. కాబట్టి నేను వారితో కూర్చొని విశ్వాసమును గురించి మరియు దాని ఫలితమును గురించి వారికి ఆలోచనను ఇచ్చాను మరియు దేవుని శక్తిని గురించి మాట్లాడాను. తరువాత నేను వారికొరకు ఆత్మయందు తీవ్రతతో ప్రార్థించాను.

దేవునికి స్తోత్రము, రెండు నెలల తరువాత, నేను ఆస్ట్రేలియాను విడిచి భారతదేశము వచ్చుచుంటిని. నేను విమానాశ్రయమునకు వచ్చినప్పుడు, నాకు పెద్ద సంచిలో బహుమతులు భార్యభర్తలు తీసుకొనిరావడమును నేను చూశాను. పదినిమిషములు వారు విమానాశ్రయములో ఏడ్చి మరియు దుంఖించడము చూసి నేను ఆశ్చర్యమునకు గురియయ్యాను. ప్రజలందరు దానిని చూచుచుండిరి.

తుదకు నా భార్య గర్భవతియైనదని భర్త నాతో చెప్పాడు మరియు వైద్యులు ఆ విషయమును ఆ రోజు దానిని ధృవీకరించారు. వారు చాలా సంతోషభరితులయ్యారు మరియు నాకు ఇచ్చిన బహుమతులలో అనేక వస్త్రములు మరియు పరిచర్యకు సహకరించు ఉపయోగకరమైన వాటిని నాకు అనుగ్రహించారు. దేవుడు వారికి ఒక కుమార్తెను అనుగ్రహించాడు మరియు తరువాత ఆయన వారికి మరి ఇద్దరు కుమారులను అనుగ్రహించి ఆశీర్వదించాడు.

ప్రియమైన స్నేహితుడా, దేవుడు మీ జీవితములో కూడ అదే సూచకక్రియను చేయుటకు సామర్థ్యముగలవాడు. దేవునియందు విశ్వాసముంచి విశ్వాసముతో ఆయనను అడుగుము. ఆయన నీ సమస్తమైన అక్కఱలను తీర్చును.

నేను ప్రకటించుచున్న ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు, పిల్లలులేని భార్యభర్తలకు పిల్లలను అనుగ్రహించుటకు సామర్థ్యముగలవాడు, రోగులను స్వస్థపరచగలడు మరియు ఇతర ఆశీర్వాదములను అనుగ్రహించగలడు. ఆయన నిన్న నేడు నిరంతరము మార్పులేని వాడు. దేవునికి మహిమ కలుగునుగాక.

*************

6వ పేజి తరువాయి భాగము...

అది విస్తరించడము మాత్రమే కాదు, అయితే మేము భారతదేశము మరియు ఇతర దేశాలలో శాఖలు కూడ స్థాపించుటకు సామర్థ్యులమైతిమి.

కాబట్టి, నిరంతరము ముందుకు కొనసాగుము, విడిచిపెట్టవద్దు. విశ్వాసముతో ఏమైతే విత్తుతామో ఈరోజు దేవుని పరిపూర్ణ సమయములో దానిని మనము కోయుదుము.

### (d) నిలిచియుండు వారసత్వము!

నిలిచియుండు వారసత్వమును మాదిరిగా విడిచిపెట్టు విధముగా జీవించుటకు దేవుడు మనలను పిలిచాడు- మోషే, దానియేలు, పౌలు, పేతురు, ఎస్తేర్, యోవేలు, మరియలు మరియు అనేకులైన ఇతరులు జీవించినట్లుగా.

2వ తిమోతి 2:2వ వచనములో, తరము వెంబడి తరములో ఆత్మసంబంధమైన అభివృద్ధి జరుగాలని పౌలు మాట్లాడాడు. తరతరముల దేవుడిని మనము సేవించుదుము, మరియు నిలిచియుండు ఫలము ఫలించుటకు దేవుడు మనలను పిలిచాడు.

మన పిల్లలు మరియు రాబోవు తరమువారు మనలను మాదిరిగా తీసుకొనే జీవితము జీవించాలి. తలిదండ్రులుగా, మన పిల్లలకు దైవభక్తితో కూడిన వారసత్వమును విడిచిపెట్టు విధముగా జీవించు బాధ్యతను దేవుడు మనకు అప్పగించాడు. నేను నా అవ్వలకు మరియు నా తలిదండ్రులకు ఎంతగానో కృతజ్ఞుడనైయున్నాను, ఏలయనగా వారు నన్ను ప్రభువు మార్గములో నడిపించారు. శాశ్వతమైన వారి వారసత్వమును బట్టి దేవునికి స్తోత్రము.

యోహాను సువార్త 15:16 మనకు జ్ఞాపకము చేయునదేమనగా యేసుక్రీస్తు మనము వెళ్లి ఫలించుటకు మరియు ఆ ఫలము నిలిచియుండుటకు ఏర్పరచుకున్నాడు. ఫలము నిజముగా నిరంతరము నిలిచియుండునట్లు ఏది చేస్తుందనగా అన్ని కాలములలో పట్టుదల మాత్రమే.

## IV. ఆటంకములు మరియు సవాళ్లు

మనమందరము ప్రభువునందు ఎదుగాలని కోరుకుంటాము మరియు మన విశ్వాసములో స్థిరముగా ఉండాలని కోరుకుంటాము. ఏదిఏమైనా, మన ఆత్మ సంబంధమైన అభివృద్ధిని ఆటంకపరచు నిజమైన సవాళ్లు ఉన్నాయి.

### (a) తీరికలేకుండ ఉండు స్థితి!

అనేక ఆటంకములలో ఒక ఆటంకము తీరికలేకుండ ఉండుట. కాలమును పొదుపు చేసుకొను పరికరములు మరియు సాంకేతికత సమృద్ధిగా ఉన్నప్పటికి, మన జీవితములు హడావిడిగా మరియు ప్రణాళికలతో అధిక భారము కలిగినదిగా ఉన్నాయి.

పని బాధ్యతలు, కుటుంబ సమర్పణలు, మరియు సంఘ కార్యక్రమములు అను వాటితో నింపబడి-తరుచుగా ఆత్మసంబంధమైన ప్రతిబింబ-మునకు మరియు అభివృద్ధికి కొంత సమయమును మాత్రమే ఇస్తున్నాము.

నేను తీరికలేకుండ ఉన్నాను, తీరికలేకుండ ఉన్నాను, తీరికలేకుండ ఉన్నాను అని ప్రజలు చెప్పడము మనము తరుచుగా వింటు ఉంటాము. ఈ ఆధునిక ప్రపంచములో సందడిచేసే ప్రపంచముగా నేను ఆలో-చిస్తున్నాను. నేను ఒకసారి ఆసక్తితో కూడిన సంక్షిప్త నామమును చదివాను, దాని తరువాత నేను తీరిక లేకుండ ఉన్నాను అని చెప్పుట నిలిపి వేశాను. తీరికలేకుండ ఉండుట అనగా సాతాను కాడిక్రింద ఉండుట అని అర్థము. మన క్యాలెండర్లు చాలా తీరిక లేకుండ ఉన్నాయి అంటే దేవునితో అన్యోన్యముగా జీవించు సమయము మనము ఎంతమాత్రము కలిగియుండలేదని అర్థము లేక ఇతర విశ్వాసులతో సంతోషించు సహవాసము లేనట్లు, అట్లయినట్లయితే మన ప్రణాళికలను తిరిగి ప్రార్థన పూర్వకముగా పరీక్షించుకొనవలసిన సమయము ఇది. యేసుక్రీస్తు వారే తరుచుగా ఏకాంత స్థలములకు వెళ్లాడు, ఆయన సమయ విషయములో అనేక డిమాండ్లు ఉన్నప్పటికి (మార్కు 1:35). ఆయనయందు నిలిచి-యుండునట్లు ఏ కార్యక్రమములనైతే మీరు తీసివేయాలో ఆలోచించుటకు మీరు మీ క్యాలెండర్‌ను చాలా జాగ్రత్తగా పరీక్షించాలని నేను మిమ్ములను ప్రోత్సహించుచున్నాను.

## (b) డిజిటల్ పరధ్యానాలు!

సగటున ఒక వ్యక్తి ఒక రోజులో 3-4 గంటలు వారి స్మార్ట్‌ఫోన్‌లతో సమయమును గడుపుచున్నారని లెక్కలు తెలియజేయుచున్నాయి. మరియు ఇది కేవలము సాధారణ ప్రజల విషయములో మాత్రమే-మనము యౌవన తరమును గురించి ఆలోచించినట్లయితే, వారు నిరంతరము వారి పరికరములతోనే సమయమును గడు-పుచున్నారు. మనము బైబిల్ ఆప్‌లను ఉపయోగించి బైబిల్ చదువుచున్న సమయములో కూడ అనేక నోటిఫికేషన్లు తరుచుగా రావడము ద్వార అనేక ఆటంకములు ఎదురౌవుచున్నాయి. దేవునితో మన సమయమును కాపాడుకోవడానికి మనము ఖచ్చితముగా ఉద్దేశపూర్వకముగా మరియు ఆచరణాత్మకమైన సరి-హద్దులను నియమించుకొనవలసిన వారమై యున్నాము.

## (c) పాప నమూనాలు!

ఒప్పుకొనని పాపము దేవునితో మన సంబంధమునకు ఆటంకము కలుగజేస్తుంది. యెషయా 59:2 సెలవిచ్చునదేమనగా, ...మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను... దావీదు ఈ విధముగా ప్రార్థించాడు, దురభిమాన పాపములలో పడకుండ నీ సేవకుని ఆపుము, వాటిని నన్ను ఏలనియ్యకుము. కీర్తనలు 19:13. దురభిమాన పాపము విషయములో మనము ప్రత్యేకముగా చాలా మెలకువగా ఉండాలి. దానిని గుర్తించడానికి కావలసిన బలమును దేవుడు అనుగ్రహించులాగున ప్రభువును అడుగుము మరియు దానిని జయించుటకు కావలసిన కృపకొరకై వేడుకొనుము.

## (d) ఆత్మసంబంధమైన అలసట!

మనము దేవునితో తక్కువ సమయము గడిపినప్పుడు, ఆత్మసంబంధమైన వనరులు తగ్గిపోవు-చున్న స్థలమునుండి సేవించుటకు మనము ప్రారంభము చేస్తాము. ఇది నిరాశ, పగ మరియు అలసిపోవుట అను నివారించలేని పరిస్థితులకు నడిపిస్తుంది. ఒకసారి ఆసక్తితో మరియు బలముతో పరుగెత్తిన ప్రజలు అలసిపోయి ఆసక్తి విషయములో అతి త్వరగా మందగించడాన్ని నేను తరుచుగా ప్రజలలో చూస్తు ఉంటాను.

మనము ఆరోగ్యకరమైన సమతుల్యతను పాటించుట అనేది చాలా ప్రాముఖ్యము. యెహోవా-యందు ఆనందించుట అనునది మన బలమైయుండాలి. మనము ఆయన సన్నిధిలో మనకుగా మనము నిరంతరము ఆసక్తిని సంపాదించుకోవలసి ఉన్నది, నూతన బలము మరియు దర్శనమును పొందుకొనవలసి వారమై యున్నాము.

మీలో ఎవరైనా అలసిపోయినవారుగా ఈ రోజు ఉన్నట్లయితే, యేసుక్రీస్తు మిమ్ములను పిలుచుచున్నాడని జ్ఞాపకము ఉంచుకొనుము.

ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగజేతును. మత్తయి 11:28.

ప్రియమైన సహోదర మరియు సహోదరీ-మణులారా, ఫలము ఫలించుటకు దేవుడు మనలను ఏ విధముగా పిలిచాడు అని మనము ధ్యానించుచున్నాము - ఆయనయందు మనము నిలిచియుండుట ద్వారానే ఇది సాధ్యమవుతుందని మనము ఎరుగుదుము. ఆయన-యందు ఏ విధముగా నిలిచి నిరంతరము నిలిచియుండు ఫలమును ఫలించాలనే విషయమై మనము ఇంతవరకు చూశాము.

అయినప్పటికి, మనము ఆటంకములను గురించి కూడ అవగాహన కలిగియున్నాము. ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనము.

మనము మన హృదయములను పరీక్షించు-కొనగా, ఏ ప్రదేశములలో మనము అభివృద్ధి చెందాలో ప్రభువు మనకు చూపించులాగున నేను ప్రార్థన చేయుదును, ఆయన రాజ్యము కొరకు మనము మరింత ఫలములు ఫలించువారముగా అవుదుము.

దేవుడు మనకు స్వేచ్ఛ అను అమూల్యమైన బహుమతిని మనకు ఇచ్చాడు-స్వాతంత్ర్యము. మనము దానితో ఏమి చేయుదుము అనేదే ప్రశ్న?

ఆయన మహిమార్థమై దానిని ఉపయోగించు-టకు మనము ఎన్నుకొందుముగాక.

**********


ప్రతిధ్వనించు పిలుపు

పరిచర్యల 57వ సంవత్సర ప్రారంభ సమావేశము!

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE REACHING NATIONS


తేదిలు:
ఆగష్టు 8 నుండి 10 వరకు
(శుక్రవారము నుండి ఆదివారము వరకు)

ప్రతిధ్వనించు పిలుపు
Main Church at Chepauk,
Chennai - 600 005.

దయచేసి ప్రార్థించి పాలుపంపులు పొందుము!

సిస్టర్ ఏంజెలిన్ సెల్వకుమారి
అసిస్టెంట్ పాస్టర్.




WANTED

1. COMPUTER OPERATORS (with typing knowledge)
2. ASSISTANT PRINTING PRESS OPERATORS
Contact: ECHO OF HIS CALL (+91) 98412 71858, E.mail : sam@echoofhiscall.org



గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

\- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **S. Sam Selva Raj** |
| A/C No. | : | **1023 2934 679** |
| IFSC | : | **SBIN 00 00 249** |
| SWIFT CODE | : | **SBI NIN BB 455** |

### *2. Bank : ICICI Bank*

| | | |
|---|---|---|
| Branch | : | **Anna Salai, Chennai-6** |
| Name | : | **Echo of His Call** |
| A/C No. | : | **6038 0502 2319** |
| IFSC | : | **ICIC 000 6038** |

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **Echo of His Call Educational Trust** |
| A/C No. | : | **1023 2923 805** |
| IFSC | : | **SBIN 00 00 249** |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at
"Egmore RMS Patrika Channel"
on 6th AUGUST, 2025

If un-delivered please return to:

**ECHO OF HIS CALL (TELUGU)**

P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**